

# అదృష్టం మళ్ళీ మళ్ళీ రాదు

## మందడి కృష్ణారెడ్డి

...ప్రియమైన దావూద్ కు

నీ ఫాతిమా అల్లా దయవల్ల క్షేమంగా రాయులేం. నీ జీవితములోనే ఇంతటి ఆశ్చర్యాన్ని- ఆనందాన్ని కలిగించే లేఖ చదివి ఉండవు.

ఈ గంజాన్ కు ఇంటికి వచ్చేసెయ్. మళ్ళీ సౌదీ వెళ్లవలసిన అవసరం లేద్దు. ఇంతవరకు నీవు సంపాదించింది చాలు.

దావూద్ నాకు తెలుసు మీ కంపెనీ షరతుల ప్రకారం మరో రెండు సంవత్సరాలు నీవు అక్కడే పనిచేయాలని. అర్ధాంతరంగా నీవు ఇండియాకు శాశ్వతంగా వచ్చేస్తే కాంట్రాక్టు ప్రకారం నీవు మీ కంపెనీకి యాభై వేలకు పైగా కట్టాల్సి వస్తుందని. ఫరవాలేదు. యాభై వేలేకాదు ఇప్పటివరకు నీవు సంపాదించిన లక్షలన్నీ కట్టేసినా ఫరవాలేదు. కాని మనిద్దరి మధ్యా ఈ దూరం మాత్రం ఇక ఇలా కొన సాగడానికి వీలులేదు.

—ఆశ్చర్యంతో నోరు తెరిచావు కదూ! దావూద్. నా ఫాతిమానేనా ఈ లేఖ రాసిందని విస్తుపోతున్నావు కదూ? ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అయిపోతున్నావు అవునా?


నీవిలా విస్తుపోవటంలో తప్పులేదు. మన పెళ్ళయి సంవత్సరం తిరక్కుండానే నిన్ను డబ్బుకోసం పరాయి దేశానికి తరిమేసిన కర్కోటకురాల్ని నేను.

ఆరోజు నాకింకా జ్ఞాపకముంది దావూద్. ఎయిర్ పోర్టులో- నీతోపాటు సౌదీ వెళ్లే వారందరి బంధువులు కన్నీరు కారుస్తూ అతి కష్టంగా వీడ్కోలిస్తుంటే. నేను మాత్రం ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "క్షేమముగా వెళ్ళి, లాభంగా తిరిగి రమ్మన మని" నవ్వుతూ చెప్పాను.

చిన్న పిల్లాడిలా నీవు ఏడుస్తూ "ఫాతిమా! మరొక్కసారి ఆలోచించుకో. డబ్బొక్కటే మనిషికి ప్రధానం కాదు. ప్రేమ, మమత, మమకారాల ముందు డబ్బు ఏపాటి చేస్తుంది? తుచ్ఛమైన డబ్బు సంపాదించటంకోసం, వేల మైళ్ల దూరం ఆవలికి నన్ను తరిమి కొట్టడం న్యాయం కాదు" అని నీ వంటుంటే ఆనాడు నిన్ను చూసి నవ్వాలో, ఏడ్వాలో అర్థంకాలేదు నాకు.

డబ్బువిలువ తెలియని అమాయకుడివి అని అనిపించింది. "పైసాయే పరమాత్మ" అన్న సూక్తి తెలియని వెర్రివాడివి అనిపించింది.

"ఫాతిమా! నేను ఇప్పుడు సంపాదించే వెయ్యి రూపాయల్తో నీవు, నేను నా ముసలి తల్లి ఆనందంగా బ్రతకొచ్చు. నీకు నేను, నాకు నీవు తోడుగా, నీడగా ఉన్నప్పుడు డబ్బు కొరత మనల్ని ఏవిధంగానూ బాధించదు. అందమైన నీ మత్తెక్కించే కన్నుల్లోకి చూస్తూ, వెచ్చని నీ వడిలో తలపెట్టుకొని గాలికి ఎగిరిపడే నీ ముంగురుల్ని సవరిస్తూ, నవ్వితే సొట్టలుపడే నీ బుగ్గల్ని ముద్దుపెట్టుకుంటూ కాలాన్నే మరచిపోయి స్వర్గంలో తేలిపోనీ నన్ను" అంటూ నా చేతులు పట్టుకొని



దీనంగా అడుగుతున్న నన్ను ఎలా ఓదార్చాలో లక్షల్ని వద్దనుకునే నీ లక్షణాల్ని ఎలా మార్చాలో అర్థంకాని అయోమయంలో పడ్డానానాడు.

దావూద్ అప్పుడు నేను నీకేమి చెప్పానో గుర్తుందా? "పిచ్చి దావూద్! నా అందమంతా నీ కోసమే!. అది ఎన్నాళ్ళయినా నీ కోసమే ఎదురుచూస్తూ ఉంటుంది. నీవు సౌదీలో అయిదు ఏండ్లు కష్టపడి వస్తే, ఆ తర్వాత జీవితాంతం మనం ఆనందంలో తేలిపోవచ్చు. డబ్బు విలువేమిటో నీకిప్పుడు అర్థం కాదు. మనకు నలుగురు పిల్లలు పుట్టుకొస్తే వాళ్ళ పెళ్ళిళ్లు, వాళ్ళ చదువులు ఎంత కష్టమో నీకు తెలుస్తుంది. అప్పుడు నీవు సంపాదించే ముష్టి వెయ్యి రూపాయలు ఏ మూలకొస్తాయి" అని నిన్ను సాధించి పోరు పెట్టాను,

అప్పుడు నీవేమన్నావో గుర్తుందా దావూద్ "అయిదేళ్లంటే ఎంత విలువైనవో తెలుసా ఫాతిమా? పెళ్ళయిన ఈ కొత్తరోజులు, ఎప్పుడు చీకటిపడుతుందా అని ఎదురు చూసే ఈ కొత్త మోజులు– నీవు లక్షలు పెడితే మాత్రం తిరిగి తీసుకురాగలవా? డబ్బులేని వాళ్ళంతా ఈ ప్రపంచంలో సుఖపట్టం లేదంటావా? నిన్నునేను ఏంచూసి నిఖా (పెళ్ళి)కి ఒప్పుకున్నానంటావు. నీ ఇద్దరక్కల పెళ్లిళ్ల బ్రహ్మాండంగా జరిపించి, కోర్టు లావాదేవీల్లో ఓడిపోయి అప్పులపాలయి వీసమెత్తు బంగారము కూడా పెట్టి నీపెళ్ళి చెయ్యలేని అపఖ్య స్థితిలోఉన్న మీ నాన్నను ఓదార్చి, నీ అంద [illegible] నా స్వంత చేసుకున్నాను. నీకు తెలుసు మీ [illegible] హతురు పడానాను నేను చేసుకుంటే ఇరవై వేల విలువయిన బంగారాన్ని మరో పాతికవేల విలువయినవస్తువుల్ని ఇస్తామన్నారు. నేను నీలాగే డబ్బుకు విలువిస్తే నిఖా ఖర్చులు కూడా పెట్టుకొని నిన్ను నాదాన్ని చేసుకుని ఉండేవాడిని కాదు" అంటున్న నీ మొండి వాదాన్ని ఎలా ఎదుర్కోవాలో ఆనాడు అర్థంకాలేదు. డబ్బున్న వాళ్ళను కట్టుకొన్న మా అక్కలు ఎంత సుఖపడిపోతున్నారో నీకు తెల్లియజేప్పాలనుకున్నాను. వాళ్ళకార్లు, వాళ్ళ బిల్డింగ్‌లు, నౌకర్లు, చాకర్లు ఆ నవాబు దర్జాలు నేనూ అనుభవించాలని ఉంది అని విడమర్చి చెప్పాలనుకున్నాను.

డబ్బు తర్వాతే ఏ ప్రేమలైనా, ఏ మోజులైనా అని ఘోషించాలనుకున్నాను. అందమైన ఇల్లు, ఇంటిముందు తోట, గేటుముందు గూర్ఖా, ఒకచిన్నికారు, ఆధునిక సౌకర్యాలు, వీధిలోకెళ్ళినా, పార్టీలకు వెళ్లినా "వీళ్లంత అదృష్టవంతులు మరొకరులేరు" అంటూ ఈర్ష్యపడే సమాజం. ఇవన్నీ– నేను చిన్నప్పటినుండి కన్న కలలనీ. భర్తగా వాటిని నిజం చేయడం నీ బాధ్యత! అని నీకర్థమయ్యేలా చెప్పాలనుకున్నాను. కాని అలా చెప్పలేదు. ఎలా చెబితే నీవు మారు మాట్లాడకుండా వెళతావో నాకు తెలుసు: అందుకే దావూద్ గుండెరాయి చేసుకొని ఏ భార్య తన భర్తతో చెప్పకూడని పద్ధతిలో చెప్పాను.

"దావూద్! నాకు నీ ప్రేమ ఎంతముఖ్యమో డబ్బూ అంతే ముఖ్యం. ఏ సౌకర్యాలు లేని ఆ రెండుగదుల చీకటి పెంకుటింట్లో నేనుండలేను. డన్‌లప్ బెడ్ కూడా లేని నల్లులతో నిండిన ఆ నవారు మంచంలో నీతో ప్రణయ రాజ్యంలో తేలలేను. స్కూటరయినా లేకుండా ఆ రిక్షాల్లో నీ పక్కన కూర్చుని సినిమాలకి, షికార్లకు రాలేను. ఖరీదైన చీరలు, మెడలో చిన్న నక్లెస్ అయినా లేకుండా పార్టీలకు వెళ్లలేను.

పుట్టిన పిల్లాడికి డొనేషన్ కట్టి మంచి పబ్లిక్ స్కూల్లో చేర్పించలేని స్థితిలో నేను పిల్లల్ని కనలేను. నెలకు పదిహేనురోజులు డ్రిల్లింగ్ ఆపరేటర్‌గా టూరుకు వెళ్ళి అలసిపోయి వచ్చే నీతో సరసాలు సాగించలేను. నీవువలచి వరించిన ఫాతిమా అనందంకోసం నీవు సౌదీకి వెళ్ళితీరాలి దావూద్. అయిదేళ్ళు కళ్ళు మూసుకుంటే ఆ తర్వాత నీవు తెచ్చే లక్షలతో మనం లక్షణంగా గడపొచ్చు. లేదంటే నీ ఇష్టం కూపస్థమండూకంలా, జీవచ్ఛవంలా నీతో కాపురంచెయ్యమంటే చేస్తాను. కాని నీవు కోరిన ఆనందాన్ని నానుండి పొందడంలేదని మాత్రం నా మీద అపవాదం మోపవద్దు"-అని.

నామాటల్ని విని నీవు ఒక్కక్షణం మౌనంగా చూశావు, నాకు తెలుసు నామాటలు నీ మనసులో ఈటెల్లా నాటుకుంటాయని కన్నీరు తుడుచుకుంటూ ఒక్కసారి దీర్ఘంగా నిట్టూర్చి వెళ్లొస్తాను ఫాతిమా" అంటూ వెనుదిరిగి చూడకుండా చెకింగ్ రూంలోకి నడిచావు

కనీసం విమానం ఎక్కేముందయినా నావైపు చూస్తావనుకున్నాను కాని ఎటూ చూడకుండా లోనికివెళ్ళిపోయావు నా ముందే రన్‌వే పైన వేగంగా కదిలి పైకి లేచింది విమానం గాలిలో చేయిఊపి ఎగురుతున్న విమానానికే "టాటా" చెప్పేను నేను.

ఈ మూడేళ్ళలో ఒక్కసారికూడా ఇండియాకు రాలేదు నీవు. మొదటి రంజాన్‌కు నేనే వద్దని రాశాను కాని రెండో రంజాన్‌కురమ్మని రాసినా నీవురాలేదు. మొదట్లో నెలకు పదివేలు పంపేనీవు తర్వాత ఓవర్‌టైంలు చేయడంతో నెలకు ఇరవై వేలకు పైగా పంపించావుపండగలన్నింటికి ఇచ్చే బోనస్‌లతో మీ బ్యాచ్‌లో

(సశేషం)